nipuna
Every Wednesday Free Supplement
05.
20 నవంబర్ 2024
పేజీలు 8

**ట్రంప్ నియామకాలు**

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయిన డొనాల్డ్ ట్రంప్ పలు నియామకాలను ప్రకటించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీని ఏర్పాటు చేయనున్నారు. దీనికి ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి నేతృత్వం వహిస్తారు. తులసి గబ్బార్డ్‌ను నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా ఎంపిక చేశారు. దీంతో ఈ పదవికి ఎన్నికైన తొలి హిందూ అమెరికన్ మహిళగా తులసి రికార్డు సృష్టించారు. తులసి తల్లిదండ్రులు మైక్ గబ్బార్డ్, కెరోల్ గబ్బార్డ్. వీరికి భారతీయ మూలాలు లేవు. కానీ వీరు హిందూ మతాన్ని స్వీకరించారు.

# ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ ఐహెచ్ఎం హైదరాబాద్

- ఆతిథ్య రంగ విద్యను అందిస్తున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్
- కోర్సు పూర్తయిన వెంటనే అవకాశాలు

***ప్రపంచంలో ట్రావెల్ అండ్ టూరిజం పరిశ్రమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచ వ్యాప్తంగా శరవేగంతో విస్తరిస్తున్న ఆతిథ్య రంగంలో ఉద్యోగావకాశాలు పుష్కలంగా లభిస్తున్నాయి. ఇంజనీరింగ్, మెడిసిన్, కామర్స్, లా తదితర రంగాల్లాగానే ఆతిథ్యం కూడా నిత్యనూతనంగా, చాలెంజ్‌గా ఉంటుంది. దీనిలో రాణించాలంటే ఈ రంగంలోని పేరుగాంచిన సంస్థల్లో డిగ్రీ, పీజీ తదితర కోర్సులు చేస్తే చక్కటి అవకాశాలు వస్తాయి. హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్ఎం) అందిస్తున్న కోర్సులు, ప్రవేశ విధానం, ఉపాధి అవకాశాల గురించి నిపుణ పాఠకుల కోసం అందిస్తున్నాం..***

**అటానమస్ సంస్థ**

- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని అటానమస్ సంస్థ. దేశ వ్యాప్తంగా సుమారు 20కి పైగా ఐహెచ్ఎంలు ఉన్నాయి. దీంతోపాటు కొన్ని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏర్పాటు చేశారు. ఐహెచ్ఎం.. నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ, నోయిడా (ఎన్‌సీహెచ్ఎంటీ) అఫిలియేటెడ్ సంస్థ. ఈ సంస్థలో డిగ్రీ చదివిన వారికి జేఎన్‌యూ నుంచి డిగ్రీ ప్రదానం చేస్తారు.

**ఐహెచ్ఎం హైదరాబాద్**

- ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లయిడ్ న్యూట్రిషన్‌ను 1972లో ఏపీ పబ్లిక్ సొసైటీస్ యాక్ట్ ప్రకారం ప్రారంభించారు. 1984లో ఈ సంస్థను అప్‌గ్రేడ్ చేసి ఐహెచ్ఎంగా పేరు మార్చారు. దీన్ని కేంద్ర పర్యాటక శాఖ పరిధిలోకి తెచ్చింది. దీంతోపాటు ఎన్‌సీహెచ్ఎంసీటీ అఫిలియేషన్ పొందింది.
- ఈ సంస్థ అప్‌గ్రేడ్ కాకముందు క్రాఫ్ట్ సర్టిఫికెట్ కోర్సులను ఇక్కడ ఆఫర్ చేసేవారు. దీనికి సంబంధించిన పరీక్షలను రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు నిర్వహించేది. 2002–03లో మూడేండ్ల డిప్లొమా స్థానంలో మూడేండ్ల బీఎస్సీ డిగ్రీ కోర్సును ప్రారంభించారు. ఈ కోర్సుకు సంబంధించి డిగ్రీ సర్టిఫికెట్‌ను జేఎన్‌యూ ప్రదానం చేస్తుంది.

**ఐహెచ్ఎం క్యాంపస్‌లు**

| | |
|---|---|
| ఢిల్లీ (పూసా) | ముంబై |
| కోల్‌కతా | చెన్నై |
| తిరువనంతపురం | హైదరాబాద్ |
| బెంగళూరు | గోవా |
| గాంధీనగర్ | జైపూర్ |
| చండీగఢ్ | గువాహటి |
| లక్నో | సిమ్లా |
| భోపాల్ | హాజీపూర్ |
| గ్వాలియర్ | శ్రీనగర్ |
| గురుదాస్‌పూర్ | భువనేశ్వర్ |
| షిల్లాంగ్ | |




**రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనివి**

- చండీగఢ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఐహెచ్ఎం–డ్రెహడూన్, ఐహెచ్ఎం– ఫరీదాబాద్, ఎస్ఐహెచ్ఎం–గ్యాంగ్‌టక్, కోజికోడ్, హమీర్‌పూర్, సిల్వాస్సా, తిరుచిరాపల్లి, రోహతక్, పుదుచ్చేరి, పానిపట్, డా.వైఎస్ఆర్ నిథిమ్, ఇండోర్, తిరుపతి, యమునానగర్, తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, దుర్గాపూర్, బాలన్‌గిరి, గయా, రాంచీ, ఉదయ్‌పూర్‌లో క్యాంపస్‌లు ఉన్నాయి.

**కోర్సులు – వివరాలు**

బీఎస్సీ (హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్)

**కాలవ్యవధి:** మూడేండ్లు

**అర్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు/ సంస్థ నుంచి 10+2 లేదా ఇంటర్‌లో ఉత్తీర్ణత. ఇంటర్‌లో ఇంగ్లిష్ తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

**వయస్సు:** ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు

**ప్రవేశ విధానం:** ఎన్‌టీఏ నిర్వహించే NCHM JEE/ డైరెక్ట్‌గా (మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యం ఆధారంగా)



**క్రాఫ్ట్ మ్యాన్‌షిప్ కోర్సు ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్**

**కాలవ్యవధి:** ఆరునెలలు

**అర్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి పదోతరగతి/ఇంటర్ ఉత్తీర్ణత. ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

**వయస్సు:** గరిష్ఠ వయోపరిమితి లేదు

**ఎమ్మెస్సీ (హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్)**

**కాలవ్యవధి:** రెండేండ్లు

**అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత లేదా హోటల్ మేనేజ్‌మెంట్ డిగ్రీ ఉత్తీర్ణత.

**వయస్సు:** ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు

**ప్రవేశ విధానం:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ లేదా డైరెక్ట్‌గా ప్రవేశం పొందవచ్చు.

**షార్ట్ టర్మ్ కోర్సులు**

- క్రాఫ్ట్స్‌మ్యాన్‌షిప్ కోర్సు ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పటిస్సరీ (కుకరీ అండ్ బేకరీ)

**కాలవ్యవధి:** ఏడాదిన్నర (18 నెలలు)

**అర్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణత. ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

**వయస్సు:** గరిష్ఠ వయోపరిమితి లేదు



**సర్టిఫికెట్ కోర్సు ఇన్ ప్రొఫెషనల్ బార్‌టెండింగ్**

**కాలవ్యవధి:** ఆరు నెలలు

**అర్హతలు:** 10+2 లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత

**వయస్సు:** గరిష్ఠ వయోపరిమితి లేదు

**హునర్ సే రోజ్‌గార్ తక్**

**కాలవ్యవధి:** రెండు లేదా మూడున్నర నెలలు

**అర్హతలు:** రూం అటెండెంట్– ఐదో తరగతి, మల్టికుసైన్ కుక్– 8వ తరగతి, ఎఫ్ అండ్ బీ సర్వీస్ స్టీవార్డ్– 10వ తరగతి, ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్– 10+2 ఉత్తీర్ణత.

**వయస్సు:** గరిష్ఠ వయోపరిమితి లేదు. కనీస వయస్సు 18 ఏండ్లు

**నోట్:** ఈ కోర్సును కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది.

## ఉద్యోగం పక్కా

- హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌ను 1972లో ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఈ సంస్థ ఏపీ, తెలంగాణ విద్యార్థులకు ఒక వరం. ఇక్కడ ఆతిథ్య రంగానికి సంబంధించిన పీజీ, యూజీ కోర్సు, సర్టిఫికెట్ కోర్సులను అందిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో ఓల్డెస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఇది. లోకల్ నుంచి గ్లోబల్ వరకు అలూమ్నీ ఉండటం ఇక్కడ చదివే విద్యార్థులకు వరం. శరవేగంతో విస్తరిస్తున్న ట్రావెల్ అండ్ టూరిజంలో ఇక్కడ చదివిన విద్యార్థులకు చక్కటి అవకాశాలు లభిస్తున్నాయి. దీంతోపాటు హైదరాబాద్‌లోని అన్ని హోటల్స్/మోటల్స్‌లో ఇక్కడి విద్యార్థులకు ఉద్యోగావకాశాలను ఇస్తున్నాయి. డిగ్రీ, పీజీ, సర్టిఫికెట్ కోర్సులు చదివే విద్యార్థులు రోజూ 8 గంటల కాలేజీ, నాలుగు గంటలు ఇంట్లో/ హాస్టల్‌లో చదివే కోర్సుపై దృష్టి పెడితే ఈ రంగంలో నిపుణులుగా మారతారు. అటువంటి అభ్యర్థులకు చక్కటి భవిష్యత్తు ఉంటుంది. మా విద్యాసంస్థలో చదివే విద్యార్థులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్స్ లభిస్తాయి. దేశ విదేశాల్లో ఈ కోర్సులు చేసిన వారికి మంచి డిమాండ్ ఉంది. డిగ్రీ/పీజీ చేసిన వారికి ప్రారంభంలో స్టయిపండరీ ట్రెయినీలుగా కనీసం 25 వేల నుంచి 50 వేల వరకు ఇస్తారు. మరికొన్ని సంస్థలు ఉచిత వసతి, భోజనం తదితర అలవెన్సులను కూడా ఇస్తున్నాయి. శిక్షణా కాలం పూర్తయినవారు మంచి ప్యాకేజీలతో ఉద్యోగావకాశాలు పొందుతున్నారు. ఈ కోర్సులు చేసిన వారికి జపాన్‌లో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. నెలకు సుమారు రూ.లక్షన్నర జీతం ఇస్తున్నారు.
- ఇక్కడ డిగ్రీ/పీజీ చదివే విద్యార్థులకు రెండో/మూడో సంవత్సరంలో ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఫైవ్‌స్టార్ హోటళ్లలో అవకాశాలు వస్తాయి. వారు చదువుతూనే నెలకు రూ.25వేల వరకు సంపాదిస్తారు.
- డిగ్రీలో హోటళ్లకు సంబంధించిన అన్ని విభాగాల ఆపరేషన్స్ గురించి ఇక్కడ బోధిస్తాం. వాటిలో ప్రధానంగా ఫ్రంట్ ఆఫీస్, ఫుడ్ అండ్ బేవరేజెస్, కిచెన్ అండ్ బేకరీ, హౌస్‌కీపింగ్, ఇంజినీరింగ్, సేల్స్ అండ్ మార్కెటింగ్, హెచ్ఆర్ తదితర విభాగాల గురించి పూర్తి అవగాహన, పట్టు లభించేలా శిక్షణ ఇస్తాం. సిలబస్ ప్రతి రెండేండ్లకు ఒకసారి అప్‌గ్రేడ్ చేస్తాం.
- ఎమ్మెస్సీ పూర్తిగా రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రాం. ఈ కోర్సులో హెచ్ఆర్, సేల్స్ అండ్ మార్కెటింగ్ రంగాలకు సంబంధించిన అంశాలను మాత్రమే బోధిస్తాం.
- మా కాలేజీలో 60 శాతం ప్రాక్టికల్స్, 40 శాతం థియరీ ఉంటుంది. దీనివల్ల విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారు.
- దీంతోపాటు సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్ నేర్పిస్తాం.
- ప్లేస్‌మెంట్ ట్రెయినింగ్ ఇస్తాం. దాదాపు ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి ఏదో ఒక సంస్థలో చక్కటి ఉద్యోగం సాధిస్తారు.
- 5, 8, 10 తరగతులు చదివిన విద్యార్థులకు కేంద్రం అందించే 'హునర్ సే రోజ్‌గార్ తక్' స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును ఉచితంగా అందిస్తున్నాం.
- ఇక్కడ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి డిసెంబర్ నుంచి మే మధ్య జరుగుతాయి. దీనికోసం కాలేజీలో సంప్రదిస్తే వివరాలు తెలియజేస్తాం. వెబ్‌సైట్‌లో కూడా దీనికి సంబంధించిన వివరాలు ఉంటాయి.



సంజయ్ కుమార్ ఠాకూర్
ప్రిన్సిపాల్
ఐహెచ్ఎం హైదరాబాద్

### చిన్నప్పటి కోరిక నెరవేర్చుకోవడానికి

*ఏ శాలిని, బీఎస్సీ 3వ సంవత్సరం*



అందరిలాగా ఇంజినీరింగ్/ మెడిసిన్ కోర్సులు కాకుండా నాకు ఇష్టమైన రంగంలో రాణించాలని నేను బీఎస్సీ కోర్సులో చేరాను. నా చిన్నప్పుడు హైదరాబాద్‌లో ఒక హోటల్‌కు వెళ్లినప్పుడు అక్కడి వాతావరణం చూశాను. ఇలాంటి సంస్థల్లో ఉద్యోగం చేయాలనే కోరిక అప్పుడే ఏర్పడింది. ఇంటర్ తర్వాత ఐహెచ్ఎంలో బీఎస్సీ చేస్తున్నాను. హోటల్స్‌కు సంబంధించిన ఆయా అంశాలను ఫ్యాకల్టీ ప్రాక్టికల్‌గా బోధిస్తున్నారు. కోర్సు పూర్తికాగానే ఉద్యోగం సంపాదిస్తానని నమ్మకం ఉంది.

### ప్యాషన్‌తో చేరాను

*ఎం అఖిల, బీఎస్సీ మూడో సంవత్సరం*



అందరిలా మూసగా ఇంజినీరింగ్, మెడిసిన్, సాధారణ డిగ్రీ కోర్సులు చేయాలనుకోలేదు. నాకు ఇష్టమైన ఆతిథ్య రంగంలో రాణించాలని ఐహెచ్ఎంలో చేరాను. కాలేజీలో ఉత్తమమైన ఫ్యాకల్టీ, చక్కటి లైబ్రరీ ఉంది. ప్రాక్టికల్స్ బాగా చేయిస్తున్నారు. కోర్సుల్లో భాగంగా కాంటినెంటల్, ఇండియాకు సంబంధించిన రకరకాల వంటలను కూడా నేర్పిస్తున్నారు. అంతేకాకుండా హోటల్ రంగానికి సంబంధించిన అన్ని విభాగాల్లో పట్టు వచ్చేలా బోధిస్తున్నారు.

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ